స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 79 సంచిక 24 13-6-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

స్మైల్ దంతవైద్యశాల
ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర, రామమూర్తి నగర్ నెల్లూరు - 524003.
ఒక్కరోజులో Teeth Whitening
Ph : 0861 : 2330949, 2344693, 9246434447


a *** hotel with 5 star comforts
DR. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# ఆగష్టులో ముందస్తు ఆలోచనలు!

పెట్రోల్ ధర ప్రపంచాన్ని కలవర పెడుతున్నది. రేపు జనవరి మార్చి మధ్యకాలానికి అది 200 డాలర్ల స్థాయికి చేరుకునే ప్రమాదం వుందని నిపుణులు భయపెడుతున్నారు. అదే జరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ తలక్రిందులై పోతాయి. మన దేశంలో దాని తీవ్రత మరింత ఎక్కువ. మన పెట్రోల్ అవసరాలలో నూటికి 80 శాతం దిగుమతుల మీదే నడుస్తున్నాయి. బ్యారెల్ 200 డాలర్ల స్థాయిలో స్థానికంగా లీటర్ పెట్రోల్ 100 రూపాయలకు మించి అమ్మాలి. అదే జరిగితే ఏమౌతుందో వూహించడానికి కూడా భయమేస్తుంది. బియ్యం యాభై రూపాయలౌతాయి. ఉప్పు పప్పు కొని తినడం విలాసంగా మారుతుంది. సగం మంది కార్లు మూల పెట్టాలి. రైళ్లు, బస్ ఛార్జీలు కూడా అందుబాటులో వుండవు. ప్రజల నిత్య జీవితం అతలాకుతలమై పోతుంది. అశాంతి రాజ్యమేలుతుంది. పొరుగునే వున్న బంగ్లాదేశ్ వంటి పేదదేశాల నుంచి వలసలు పెరిగి పోతాయి. ఇదంతా ఊహాజనితమే. కానీ అంతర్జాతీయ మార్కెట్లో పెట్రోల్ ధర రోజు రోజుకూ ఎగబ్రాకుతున్న తీరు చూస్తే, ఆ భయానక వూహ నిజం కావడం ఖాయమేమోనన్న సందేహం అందరిలో వుంది. మన లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు రెండింటికీ వచ్చే ఏప్రిల్ వరకు గడువు వుంది. నిపుణుల జోస్యం ఆచరణకు వస్తే, సరిగ్గా ఆ సమయానికి జనం తీవ్రమైన నిరాశ, నిస్పృహలతో సతమతమౌతూ వుంటారు. అప్పుడు పోయి వారిని ఓట్లు అడగడం అన్న ఆలోచనే రాజకీయ వాదులకు వెన్నులో చలి పుట్టిస్తున్నది. కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఈ విషయంలో మరింత భయ పడుతున్నది. ఇప్పటికే ఆ పార్టీ పరిస్థితి దేశంలో ఎక్కడా బాగాలేదు. గత ఏడాది కాలంగా జరిగిన ప్రతి ఎన్నికలోనూ ఓటమి పరాభవం ఎదురౌతున్నది. ఎన్నో ఆశలు పెట్టుకున్న కర్నాటక కూడా చేజారి పోయింది. ఇప్పుడే పరిస్థితి అంత అధ్వాన్నంగా వుంటే ఇక ధరలు వీర విహారం చేసే సమయంలో ఎన్నికల ఫలితాలు ఎట్లా వుంటాయో అంచనా వేయడం పెద్ద కష్టం కాదు. ఇప్పటికే ఒక్క ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వాలు నడుస్తున్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కర్నాటక, గుజరాత్, ఒరిస్సా వంటి కీలక రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు పుట్టగతులు లేవు. ధరలు ఆకాశానికి ఎగిసిన తర్వాత ఎన్నికలకు వెళ్తే, మిగిలిన ఈ రెండు రాష్ట్రాల మీద కూడా ఆశ వదిలేసుకోవల్సిందే.

**అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ పెట్రోల్ 200 డాలర్ల ధర పలికితే ఇండియాలో లీటరు వంద రూపాయలమ్మాలి. అదే జరిగితే రవాణా ఛార్జీలు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలన్నీ కొండెక్కి కూర్చుంటాయి. ఆ పరిస్థితుల్లో ఎన్నికలు ఆత్మహత్యా సదృశ్యమన్నది కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన.**

ఈ భయమే కాంగ్రెస్ అగ్ర నాయకత్వంలో ముందస్తు ఎన్నికలను పురికొల్పుతున్నది. ఢిల్లీలో గత ఒకటి రెండు వారాలుగా వున్నతస్థాయిలో నడుస్తున్న మంతనాలు పరిశీలిస్తే, ఆగష్టు ప్రాంతంలో లోక్‌సభ రద్దు తప్పదన్న సూచనలు కన్పిస్తున్నాయి. ఆగష్టులో చిట్టచివరి లోక్‌సభ సమావేశాలు నిర్వహించి, అవసరమైన బిల్లులను మంజూరు చేసి, వీలైతే కమ్యూనిస్టుల మాట కాదని అయినా అమెరికాతో అణు ఇంధన ఒప్పందం కుదుర్చుకుని, ఆ వెంటనే లోక్‌సభ రద్దు చేయాలన్నది కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఆలోచన అని చెప్తున్నారు. ఆగష్టులో లోక్‌సభ రద్దు అయితే, అక్టోబర్ నుంచి డిసెంబర్ లోపల ఎప్పుడైనా ముందస్తు ఎన్నికలు జరిగి పోతాయి. ఎన్నికల కమీషన్ కూడా ఆగష్టు తర్వాత ఎప్పుడైనా

తరువాయి 4వ పేజీలో

## చిరంజీవి సినిమా ముందే విడుదల

ఆగష్టులో లోక్‌సభ రద్దవుతుందన్న వదంతులతో చిరంజీవి మీద కూడా ఒత్తిడి పెంచుతున్నారు అభిమానులు. ఆయన రాజకీయ సినిమాను ముందే విడుదల చేయమని బలవంత పెడుతున్నారు. తన నూతనపార్టీ స్థాపన ఆగష్టులో శుభ ముహూర్తం చూసి ప్రారంభించాలన్నది చిరంజీవి ఆలోచన. అయితే అంత దూరం ఆగే ఓపిక, సహనం దానికోసం ఎదురు చూసే వారిలో లేవు. అయ్యవారు వచ్చేంత వరకు అమావాస్య ఆగదన్నట్లు, ఈయన ముహూర్తాల కోసం తాత్సారం చేస్తే అసలుకే మోసమన్నది భయం. ఆగష్టులో లోక్‌సభ రద్దయితే, అప్పుడు పార్టీ పెట్టినా ఎన్నికలకు సిద్ధమయ్యే సావకాశం వుండదు. కనీసం ఒకసారైనా రాష్ట్రం మొత్తం కలియ తిరిగితే తప్ప నాయకులు, కార్యకర్తలు ఆ



పార్టీలో చేరరు. వ్యవస్థ నిర్మాణం జరగదు. పొత్తు చర్చలు ముందుకు సాగవు. అందువల్ల ఈ నెలలోనే పార్టీ ప్రకటన చేసి, పర్యటన మొదలు పెట్టమని చిరంజీవి మీద ఒత్తిడి పెడుతున్నారు. అందుకు ఆయన ఏమి చేస్తాడో వెండి తెర మీద చూడాల్సిందే.

## సీనియర్ల దుకాణం బంద్

గత ఆరేడు నెలలుగా ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి కంట్లో నలుసు, కాలి ముల్లు వలె సల్పుతుండిన కాంగ్రెస్ సీనియర్ల నోళ్లు ఒక్కసారిగా మూతపడి పోయాయి. తెలంగాణాలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఐదు సీట్లు గెల్చుకోవడంతో ఎక్కడి దొంగలు అక్కడనే గప్‌చిప్ అన్నట్లుండి పోతున్నారు. జి.వెంకటస్వామి, ఉప్పునూతల, వి.హనుమంతరావు వంటి పార్టీ ముఖ్యులంతా ఉపఎన్నికల ముందు వైఎస్‌పై తీవ్ర స్థాయిలో విరుచకపడ్డారు. కాంగ్రెస్ చిత్తు చిత్తుగా ఓడిపోతుందని జోస్యం చెప్పారు. తీరా ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలం కావడంతో అందరి నోళ్లు మూతపడ్డాయి. తెలంగాణావాదం పేరిట ఇంతకాలం పిసిసికి ప్రత్యామ్నాయంగా నడిపిన సీనియర్ల దుకాణం పూర్తిగా బంద్ అయిపోయింది. రేపటి ఎన్నికలకు చీకాకు తప్పిపోయింది.

ప్రభవ
ఫోన్: 2323167, 2329567
ఆదివారం కూడా తెరచి వుండును.

MBBS మరియు BDS కోర్సులకు అతి తక్కువ ప్యాకేజీలతో అడ్మిషన్స్ కొరకు మమ్ములను సంప్రదించండి.
MBBS
BDS
B.Tech (All Branches)
MCA
MBA
M. Tech
CARE EDUCATIONAL CONSULTANCY
నెల్లూరు - 524001
92464 28028
92464 21021
92469 28028
92469 18018

శ్రీ చంద్రారెడ్డి డిగ్రీ కాలేజి
(S.V.U.అనుబంధ సంస్థ)
ముత్తుకూరు బస్టాండు దగ్గర, నెల్లూరు. ఫోన్ : 2319493, 6531316
ఫలితాలలో నిజం... ప్రకటనలో నిజాయితీ... అందుకే చంద్రారెడ్డి డిగ్రీకాలేజ అంటే అందరికీ ఓ నమ్మకం... ఓ ధైర్యం
మొన్న డిగ్రీ తృతీయ సంవత్సర ఫలితాలలో, నేడు ద్వితీయ సంవత్సర I-CET మరియు NIMCET లలో అద్భుత ఫలితాలు సాధించిన మా విద్యార్థులకు, అందుకు సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి మా అభినందనలు...
డిగ్రీ ద్వితీయ సంవత్సర ఫలితాలు (2008)
93.5% T. RAMESH M.S.Cs
93.3% E. SUMALATHA M.S.Cs
91.3% D. SUPRIYA M.E.Cs
91.1% Sd. JAYAHEERA M.S.Cs
91.1% V. NEELIMA M.E.Cs
91.1% K. PRAVEENA M.E.Cs
T. SUSHMA
SK. RIZWANA
P.G. KHATOON
M. PRIYADARSHINI
N. HARIBABU
I-CET మరియు NIMCET లలో (2008) STATE మరియు ALL INDIA RANKS
All India 46 Rank (NIMCET)
All India 132 Rank (NIMCET)
State 107 Rank (I-CET)
State 137 Rank (I-CET)
D. SAI RAJESH III M.P.C
P. MONOJ GUPTHA III M.P.C
సి. చంద్రారెడ్డి, M.Sc., డైరెక్టర్
డిగ్రీ మొదటి సంవత్సరము అడ్మిషన్లు జరుగుచున్నవి.
గమనిక : జూనియర్, సీనియర్ ఇంటర్ క్లాసులు జరుగుచున్నవి.
PHF. కోటంరెడ్డి ప్రతాప్‌రెడ్డి M.Sc., M.Phil కరస్పాండెంట్ & ప్రిన్సిపాల్

# మేయర్ నోటీసుకు మధ్యలో బ్రేక్

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పులిమి శైలజ తొలగింపుకు ప్రాథమిక చర్యగా షోకాజ్ నోటీస్ జారీ చేయాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, దాన్ని అమలు చేయడానికి వెనుకా ముందు ఆడుతున్నట్లు తెలుస్తున్నది. ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ఒత్తిడి తట్టుకోలేక, ఎంతమంది ఎన్ని విధాలుగా వారించినా, ఆ నిర్ణయం తీసుకున్నాడు ముఖ్యమంత్రి. అందుకు కేంద్ర పరిశీలకుడు వీరప్ప మొయిలీ అనుమతి సైతం తీసుకున్నాడు. అయితే మునిసిపల్ అధికారులు, న్యాయశాఖ ఇందుకు అభ్యంతరం చెప్తున్నట్లు తెలుస్తున్నది. మేయర్ మీద వివేకానందరెడ్డి ప్రతిపాదించిన 15 ఆరోపణలలో కేవలం రెండింటికి మాత్రమే కొద్దో గొప్పో ఆధారాలు లభించాయట. కాలేషా అనే టౌన్ ప్లానింగ్ ఇన్‌స్పెక్టర్ మేయర్ మీద ఇచ్చిన అబద్ధపు స్టేట్‌మెంట్ అందులో ఒకటి. ఎప్పుడో 1985లో ఆమె కుటుంబ సభ్యులు ఇళ్ళస్థలాలు అమ్మిన లే ఆవుట్‌లో పార్కు కోసం వదలి పెట్టిన స్థలాన్ని మేయర్ ఆక్రమించారని; దానిపై చర్య తీసుకోకుండా తనను బెదిరించారని స్టేట్‌మెంట్ ఇచ్చాడట ఆ ప్రబుద్ధుడు. ఎమ్మెల్యే ఒత్తిడి మీద సంతకం పెట్టినట్లున్నాడు. అయితే స్థలం ఆక్రమణ నిజమే అయితే, 1985 నుంచి, ఈ ఇరవై రెండేళ్ల కాలం ఏమి చేస్తున్నారని న్యాయస్థానాలు ప్రశ్నిస్తే లేనిపోని తలనొప్పులు వస్తాయని భయపడుతున్నారు అధికారులు. ఒక చిరుద్యోగి ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద, కనీస పాటి విచారణ కూడా లేకుండా ప్రజలెన్నుకున్న మేయర్‌ను తొలగించడానికి చేసే ప్రయత్నానికి న్యాయస్థానాలలో ఇబ్బందులు తప్పవన్నది అధికారుల భయం. అందువల్ల ఫైల్ తయారుచేసి పంపినప్పటికీ, దానిపై నిర్ణయం వద్దని ముఖ్యమంత్రికి నివేదిస్తున్నారు వున్నతాధికారులు. దానితో మొత్తం వ్యవహారానికి బ్రేక్ పడిపోయింది. మరొక ప్రక్క ఈ నిర్ణయం వల్ల రాజకీయంగా ప్రజలలో కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టి పోతుందని ఒకరిద్దరు జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి చెప్పినట్లు వినికిడి. ఈ చెడు ప్రభావం ఒక్క నెల్లూరుకు పరిమితం కాదని, చుట్టు ప్రక్కల నియోజకవర్గాలలో కూడా జనం కాంగ్రెస్‌ను అసహ్యించుకొనే ప్రమాదం వుందని చెప్పారట. వీటన్నింటికీ అతీతంగా ముఖ్యమంత్రి చేత బలవంతంగానైనా ఉత్తర్వు విడుదల చేయించాలనే పట్టుదలతో హైదరాబాదులో మకాం పెట్టి వున్నాడు ఎమ్మెల్యే.

# పిండి, చాట్ల పదవీ వైరాగ్యం

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ డివిజన్ ఛైర్మన్లుగా నిలవడానికి సీనియర్ కార్పొరేటర్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల నరసింహారావుతో పాటు, ఫత్తేఖాన్‌పేట కార్పొరేటర్ పిండి సురేష్ కూడా విముఖత చూపారని తెలుస్తున్నది. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఎంతగా బ్రతిమలాడినా వీరిద్దరూ ససేమిరా అన్నారట. డివిజన్ ఛైర్మన్ పదవి అంత తేలికగా తీసిపారే యదగింది కాదు. ఆ ఛైర్మన్‌లకు స్టాండింగ్ కమిటీ సభ్యత్వం దక్కుతుంది. మునిసిపాలిటీలో జరిగే ప్రతి పనికీ స్టాండింగ్ కమిటీ ఆమోదం కావాలి. అందువల్ల మునిసిపల్ రాజకీయాల్లో దానికి కీలక ప్రాధాన్యత వుంటుంది. వీరిద్దరూ మునిసిపల్ రాజకీయాలలో తల పండిన వారు. అయినా సరే పదవీ వైరాగ్యం ప్రదర్శించారంటే కారణం ఏమిటి అన్నది ప్రశ్న. మునిసిపల్ వ్యవహారాలలో ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మితిమీరిన జోక్యం, ఏ పని అయినా అటు భానుశ్రీ కోసం, ఇటు ఆనం జయకుమార్‌రెడ్డికో మాత్రమే దక్కాలని చేస్తున్న ఒత్తిడి వంటి కారణాల వల్ల, ఈ పదవులు తీసుకుంటే తమకు లేనిపోని చికాకులు వస్తాయని భయపడడమే కారణమని చెప్తున్నారు. అయితే అంతకంటే రేపు ఆగస్టులో రాబోయే కొత్త పార్టీ పట్ల మక్కువతోనే ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చే పదవులకు దూరం జరిగారన్న వదంతి కూడా విన్పిస్తున్నది.

# గుడి భోక్తలు సిగ్గు విడిచేశారు!

తప్పు చేయడం మానవ సహజం. అది తప్పని తెలిసిన తర్వాత సరిదిద్దుకోవడం పెద్ద మనిషితనం. వేణుగోపాలస్వామి గుడి భూములను యాభై కోట్ల మేరకు కొల్లగొట్టిన దేవస్థానం ధర్మకర్తలలో ఆ పరివర్తన కనిపించడం లేదు. గత రెండు వారాలుగా 'జమీన్‌రైతు' పత్రికలో ఈ విషయమై వచ్చిన వార్తల పట్ల కానీ; తెలుగుదేశం నాయకుడు ఆనం వెంకటరమణారెడ్డి చేసిన ఆందోళనకు కానీ కనీసపాటి స్పందన కూడా చూపడం లేదు వారు. దొంగకు తేలు కుట్టిన చందంగా గమ్మునుండి పోతున్నారు.

ధర్మకర్తల మండలిలో ఎవరి పేర్లున్నా పెత్తనం ఎమ్మెల్యే వివేకానంద రెడ్డిదే అని తెలియని వారు లేరు. ఆయన ఆజ్ఞ లేకుండా చీమ కూడా కుట్టదు. ఈ యాభై కోట్ల భూ కుంభకోణంలో ఆయనకు వాటా లేకుంటే, ఇంత చెడ్డపేరు నెత్తిన వేసుకునే పరిస్థితే తలెత్తదు. అందువల్లనే లోకం కోడై కూస్తున్నా, జనం తన ముఖాన వూసే పరిస్థితి ఏర్పడినా, సిగ్గు వదలి మౌన వ్రతం పాటిస్తున్నారు.

కడుపుకు అన్నం తినే వాడైతే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇంత ఘోరం జరుగుతుంటే చూస్తూ వూరుకుంటాడా అని గతవారం మేము చేసిన వ్యాఖ్య ఆయన్ను, ఆయన అనుచరులను బాధించినట్లున్నది. అంత కఠినంగా వ్యాఖ్యానించాలా అని అడుగుతున్నారు. అయితే గుడి ఆస్తులలో గోల్మాల్ జరిగిందన్నది వాస్తవం. దాన్ని మంత్రి గారు కూడా కాదనలేరు. కడుపుకు అన్నం తప్ప వేరే పదార్థాలు



తినని వాడైతే, తమ కుటుంబం పెత్తనంలో వుండే దేవస్థానం ఆస్తికి అంత నష్టం జరిగేటప్పుడు సంబంధిత అధికారులను పిలిచి తప్పు సరిదిద్దుతాడు కదా? ఎక్కడో జొన్నవాడలో ఒక లక్ష రూపాయల అక్రమం జరిగిందని గొంతు చించుకున్న వాడికి, ఇప్పుడు నోరు పెగలడం లేదేమి? తమ సోదరులు దేముడిని ఎంతగా దోచుకున్నా తప్పుకాదని భావించేవాడిని, కడుపుకు అన్నం తినే వాడివేనా అని ప్రశ్నించడం తప్పు అవుతుందా చెప్పండి?

## కెసిఆర్ సేహ్నం కోసం

16వ పేజీ కొరవ

విముఖుడు. తెలంగాణా ఏర్పాటుకు, వేర్పాటు వాదానికి ఆది నుంచి బద్ధ వ్యతిరేకి ఆయన. గత ఎన్నికలలోనే టిఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని పెద్ద తప్పు చేశామన్న భావన ఆయనది. తన అభివృద్ధి మంత్రంతో మళ్లీ అధికారంలోకి రాగలమన్న నమ్మకం ఆయనలో పుష్కలంగా వుంది. ఉప ఎన్నికలలో ఐదు సీట్లు గెల్చిన తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యేలలో ఆయన మీద విశ్వాసం పెరిగిపోయింది. ఏదో ఒకటి చేసి తమను గెల్పిస్తాడన్న ధీమా కన్పిస్తున్నది వారిలో. నిన్న మొన్నటి వరకు చిరంజీవి వస్తే తమ గతేమిటన్న దిగులుతో వున్న వారు కూడా ఇప్పుడు మా నాయకుడి మంత్రజాలం ముందు చిరంజీవి సినీ గారడీలు పని చేయవని వ్యాఖ్యానిస్తున్నారు. చిరంజీవి వస్తే ఎంత, పోతే ఎంత అని వెటకారం చేస్తున్నారు.

అయితే కాంగ్రెస్ అధిష్టానం మాత్రం రిస్క్ తీసుకునే పరిస్థితిలో లేదు. ఉత్తర భారతంలోని కీలక రాష్ట్రాలు వేటిలోనూ కాంగ్రెస్‌కు సీట్లు దక్కే అవకాశం లేదు. అక్కడొకటి, ఇక్కడొకటిగా మాత్రమే గెలిచే అవకాశం వుంది. దక్షిణాదిలో, మరీ ముఖ్యంగా ఆంధ్రాలోనే కాంగ్రెస్‌కు ఒక మొత్తంగా సీట్లు రావాలి. అటువంటప్పుడు ఇక్కడ రాజకీయ ప్రయోగాలు చేయడం సమంజసం కాదన్నది అహ్మద్ పటేల్ వంటి సోనియా సన్నిహితుల వాదన. కెసిఆర్‌ను కలుపుకుని వెళ్తే, ఆంధ్రా నుంచి 30 స్థానాలు గెల్చుకోగలమన్నది ఆయన అంచనా. అందువల్లనే, ఉప ఎన్నికల ఫలితాలు రాగానే, కెసిఆర్‌కు ఫోన్ చేశాడు. నీది ఓటమని చింత పడవద్దు, తెలంగాణాలో ఇప్పటికీ నీదే పై చేయి అని మేము నమ్ముతున్నాము, మనం కల్సి పని చేద్దాం అని స్వాంతన వచనాలు పలికాడు.

అయితే కెసిఆర్ కాంగ్రెస్‌తో కలవడానికి ఇష్టపడతాడా అన్నది ప్రశ్న. తెలంగాణా ఇస్తామని ఎవరు ప్రకటిస్తే, వారితో కలుస్తానని బయటకు చెప్తున్నప్పటికీ, గత నాలుగేళ్లుగా కాంగ్రెస్‌తో ఎదురైన అవమానాలు అంత సులభంగా మర్చిపోయేతత్వం కాదాయనది. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రాభవం నడిచినన్నినాళ్లు, కాంగ్రెస్ ద్వారా తెలంగాణా రావడం అనేది భ్రమ అన్న నిజం ఆయనకు బాగా తెలుసు. ఈ ఉప ఎన్నికలలో తన అశ్రద్ధ, నిర్లిప్తత వల్లనే ఓటమి ఎదురైందన్న నిజం అర్థం చేసుకుని, గతంలో తమ పార్టీని, ఉద్యమాన్ని బలపరచిన శక్తులన్నిటినీ తిరిగి మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు కెసిఆర్. గద్దర్‌ను, ప్రముఖ నక్సల్ నేత రాజన్నను కలవడానికి కారణం అదే. గత ఎన్నికలలో నక్సల్ సంస్థలన్నీ టిఆర్ఎస్‌ను బేషరతుగా బలపరచాయి. అప్పట్లో వారికి గ్రామాల మీద పట్టు వుండేది; కెసిఆర్ వంటి ప్రాంతీయవాది బలోపేతం కావడం తమపై ప్రభుత్వ ఒత్తిడి తగ్గడానికి ఉపకరిస్తుందన్న వ్యూహం వుండింది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. నక్సల్స్‌ను కోలుకోలేని రీతిలో అణిచి వేశాడు ముఖ్యమంత్రి. వరంగల్, కరీంనగర్ జిల్లాలలోనే వారి ఉనికి ప్రశ్నార్థకం. కోల్పోయిన శక్తిని తిరిగి పుంజుకోవాలంటే వారికి కూడా కెసిఆర్ వంటి శక్తుల అవసరం చాలా వుంది. అయితే, కాంగ్రెస్‌తో కల్సి ఎన్నికలలో పోటీచేసే పక్షంలో మావోయిస్టులు కెసిఆర్‌ను సమర్థించక పోవచ్చు.

తెలుగుదేశంలోని ఒక బలీయ వర్గం సైతం, టిఆర్ఎస్‌తో పొత్తుకు తహ తహ లాడుతున్నది. తెలంగాణాపై ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చి, టిఆర్ఎస్‌తో కల్సి పోటీచేస్తే మళ్లీ అధికారం తమదే అని నమ్ముతున్నారు వారు. ఆ మేరకు చంద్రబాబు మీద వత్తిడి పెంచుతున్నారు. చిరంజీవికి కూడా కెసిఆర్ పట్ల ఆసక్తి వుందని వినికిడి. మొత్తం మీద అన్ని ప్రధాన రాజకీయ పక్షాలూ కెసిఆర్ స్నేహం కోసం వెంపర్లాడుతున్నాయి. వీటిలో ఆయన దేన్ని ఎంచుకొంటాడో ఇప్పుడే చెప్పలేము.




## ముందస్తు

మొదటి పేజీ కొరవ

ఎన్నికలు జరపడానికి సిద్ధమని ప్రకటన చేసింది.

ముందస్తు ఎన్నికలు నాకు ఇష్టం లేదు, అయితే ఏ కారణం వల్లనైనా లోక్‌సభ రద్దు జరిగితే, దానితో పాటు శాసనసభకు కూడా కల్సి ఎన్నికలు జరపక తప్పదని ముఖ్యమంత్రి వైఎస్ వ్యక్తం చేసిన అభిప్రాయంలోని అంతర్యం ఇదే.

మొత్తం మీద ఆగష్టులో చట్ట సభల రద్దుకు ఇటు హైదరాబాద్‌లో, అటు ఢిల్లీలో కూడా ఆలోచనలు కొనసాగుతున్నాయి. అంతకు మించి వేరే గత్యంతరం కూడా లేదు. చివరి నిముషం వరకు అధికారాన్ని అనుభవిద్దామన్న దురాశకు పోతే, ఆ తర్వాత అధికారయోగం అన్నదే మిగలదు. ఎన్నికలలో ధరల ప్రభావం ఎట్లా వుంటుందో వివరించి చెప్పనవసరం లేదు. ఒక్క ఎర్రగడ్డల ధరకు ఎన్డీఏ ప్రభుత్వం బలై పోయింది గతంలో. అన్ని నిత్యావసర వస్తువుల ధరలూ ప్రజలకు అందుబాటులో లేని దారుణ పరిస్థితి ఏర్పడితే, అధికారంలో వున్న పార్టీని ప్రజలు ఎంత చీత్కరించుకొంటారో వర్ణించనవసరం లేదు. ఆ ప్రమాదాన్ని కొని తెచ్చుకోవడం కంటే, ముందస్తు ఎన్నికలకు వెళ్లడమే విజ్ఞత అన్నది అందరి అభిప్రాయం. కార్యకర్తలకు మండలానికి కోటి రూపాయల పనులు పందారంతో సహా రాష్ట్రంలో తాను తల పెట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్ని టినీ వేగిర పర్చమని అధికారులను పరుగులు పెట్టిస్తున్నాడు ముఖ్యమంత్రి. ఆగష్టు లోపల అన్ని పథకాల అమలు జరిగిపోవాలన్నది ఆయన అభిమతం. ఆ తర్వాత చేద్దామన్నా ఎన్నికల కమీషన్ అడ్డుకొంటుందేమోనని భయం. ఆయన తొందర చూసినా, ముందస్తు ఎన్నికలు తప్పవన్న నమ్మకం కల్గుతున్నది.

## ముత్తుకూరులో రియల్ హవా

ముత్తుకూరు మండలంలో కృష్ణ పట్నం పోర్టు, థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాల వల్ల భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఎక్కడాలేని విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులుగా జరుగుతూ లాభాల పంట పండించుకొంటున్నారు వ్యాపారులు. ఎకరా కోటి రూపాయలు ధర పలుకు

### ఎకరా కోటి రూపాయలు

తుంటే ఎంతమేర భూములు ధరలు పెరిగాయన్నది తెలుసుకోవచ్చు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుండడంతో ఇళ్ల ప్లాట్లు మంచి ధరనే పలుకుతున్నాయి. మండలంలో అంకణం 70వేల నుంచి లక్ష రూపాయలకు పైగా వుంటున్నది. భూముల యజమానులు, కొనేవారి కంటే దళారులు రెండు చేతులా లాభాలను ఆర్జిస్తున్నారు. పట్టా భూమి, పంచాయితీ అప్రూవ్ అయిందో లేదో చూసుకోకుం

తరువాయి 14వ పేజీలో



పదవ తరగతి పరీక్షల్లో జిల్లా ప్రథముడిగా నిలిచిన విద్యార్థి రూప్‌వరుణ్‌కు సైకిల్ బహూకరించి సన్మానిస్తున్న నెల్లూరు రోటరీ క్లబ్ సభ్యులు.

## కావలీయులకు కుచ్చుటోపీ

నిరుద్యోగుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని నిలువునా దగా చేసే వారు ఇటీవల కాలంలో ఎక్కువయ్యారు. మా సంస్థల్లో కోర్సు చేసినట్లయితే ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగం లభిస్తుందని చెప్పి లక్షల్లో వసూలు చేసుకొని ఉడాయిస్తున్న బోగస్ సంస్థల గురించి రోజూ వింటుంటాం. కావలి

### సాఫ్ట్‌వేర్ కంపెనీ నిర్వాకం

పట్టణంలోనూ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఒకటి ఇదే విధంగా నిరుద్యోగులను నమ్మించి మోసం చేసింది. బాపూజీనగర్ కాలనీలో వెలసిన ఓ కంపెనీ ఇరవై వేల రూపాయలు చెల్లించినట్లయితే ఉద్యోగం ఇవ్వడంతోపాటు నెలకు మూడు వేలకు తగ్గకుండా జీతం ఇస్తామని చెప్పడంతో అప్పోసొప్పో చేసి నిరుద్యోగులు డిపాజిట్ చేస్తున్నారు. ఎక్కడ ఉద్యోగాలు ఇస్తారు, ఎలా జీతాలు చెల్లిస్తారని ప్రశ్నిస్తే మాత్రం తాను గట్టుపల్లి చింత

తరువాయి 14వ పేజీలో

# జొన్నవాడ ఉత్సవ కమిటీ రుబాబు

### బ్రహ్మోత్సవాల్లో ఇష్టమొచ్చినట్లు పూజలు

జొన్నవాడ దేవస్థానంలో జరిగే పూజల పట్ల కంచి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి అసంతృప్తిని వ్యక్తం చేసి, తీరు మార్చుకోమని చెప్పినా బ్రహ్మోత్సవ కమిటీ వారు మాత్రం కంచి స్వామి వ్రాతపూర్వకంగా చెప్పారా, మేము చెప్పిందే చేయాలని హుకుం జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కామాక్షితాయికి పూజ చేసే ముందు, శ్రీచక్ర యంత్రానికి పూజలు జరపాలని కంచిస్వామి సూచించారు. పది రోజులపాటు కంచి స్వామి చెప్పినట్లుగా పూజా విధానాలు నిర్వర్తించినా, బ్రహ్మోత్సవాల నిర్వహణకు క్రొత్తగా ఏర్పాటైన ఉత్సవ కమిటీ తాము చెప్పినట్లు వినాలని పూజారులకు ఆదేశాలు జారీ చేయడంతో దేవాలయ పూజారులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాల్సిన ఉత్సవ కమిటీ దానిని ప్రక్కనబెట్టి పీఠాధిపతులు చెప్పిన పూజా విధానాన్ని రద్దు చేయించడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. మరోవైపు ఉత్సవ కమిటీ గొంతెమ్మ కోర్కెలకు అంతే లేకుండా పోతుంది. ఏసి రూములు, డబుల్ కాట్ కావాలని దబాయిస్తుండడంతో దేవస్థానం అధికారులు నివ్వెరపోతున్నారు.



నెల్లూరులో చిన్నపిల్లలకు పాన్ పరాగ్, గుట్కాలు, సిగరెట్ల విక్రయాన్ని నిషేధించాలని కోరుతూ డిఆర్వో జయరామయ్యకు వినతిపత్రం సమర్పిస్తున్న ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు మహమ్మద్ రవూఫ్.

## బుచ్చిలో ఆటోల దూకుడు

బుచ్చిరెడ్డిపాళెంలో తిరుగుతున్న ఆటోల దూకుడుకు ప్రజలు అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని తిరగాల్సి వస్తోంది. బుచ్చి - చెన్నూరు, బుచ్చి - నెల్లూరు రూట్లలో మరీ పట్టపగ్గాలు

తరువాయి 14వ పేజీలో



సూళ్లూరుపేటలో జరిగిన రైతు సదస్సులో విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన జల విద్యుత్ ఉత్పత్తి స్టాల్‌ను తిలకిస్తున్న మహిళా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం తదితరులు.

## కృష్ణపట్నంలో పని దొరకడం లేదు

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిన చందంగా వుంది కృష్ణపట్నం ప్రాంతంలోని వ్యవసాయ కూలీల పరిస్థితి. ఒక వైపు పోర్టు, మరోవైపు అల్ట్రామెగా విద్యుత్ కేంద్రాల రాకతో భూముల ధరలకు రెక్కలు వచ్చిన నేపథ్యంలో రోజు కూలీకి వెళ్లి పూట గడుపుకొనే వారు మాత్రం పనులు లేక అలమటిస్తున్నారు. అల్ట్రామెగా విద్యుత్ కేంద్రం, సూపర్ క్రిటికల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు 3,600 ఎకరాల వ్యవసాయ భూమి సేకరించారు. ప్రాజెక్టులు ఏర్పాటవుతున్న ప్రదేశాలలో కూలీలకు పని లేకపోవడంతో వారు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. కృష్ణపట్నంలో 2,400 ఎకరాలు,

### కూలీలకు ఎన్ని కష్టాలు!

నేలటూరు, పైనాపురం గ్రామాలలో 1200 ఎకరాలను సేకరించిన రెవిన్యూ యంత్రాంగం ఆయా ప్రాంతాలలో జీవనభృతి కోల్పోయిన కుటుంబాలకు అందించాల్సిన ప్యాకేజీని ఇంతవరకు అందించకపోవడంతో కూలీ పనులు లేక కుటుంబ పోషణ కష్టంగా మారిందని వాపోతున్నారు. పోర్టు కారణంగా జీవనభృతి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు, ఉప్పు తయారీ కార్మికు

తరువాయి 14వ పేజీలో



పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపకాన్ని నిరసిస్తూ నెల్లూరులో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బివి.రాఘవులు, టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పముజుల దశరథరామయ్య, రమేష్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి తదితరులు.

## కాలుష్యపు కోరల్లో కృష్ణపట్నం

కృష్ణపట్నం పోర్టు నుంచి చైనాకు ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేస్తూ గనుల యజమానులు కోట్లకు పడగలెత్తుతుంటే ఈ ప్రాంత ప్రజలు మాత్రం దుమ్ము ధూళి వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కడప జిల్లా ఓబులాపురం నుంచి టన్నుల కొద్దీ ముడి ఇనుము లారీల ద్వారా ప్రతినిత్యం కృష్ణపట్నం పోర్టుకు రవాణా అవుతుంటుంది. ఈ ఐరన్ ఓర్ లారీల కారణంగా పలువురు మృత్యువాత పడుతున్నారు. ఈ లారీల నుంచి వస్తున్న దుమ్ము, ఇనుప ఖనిజం రేణువులు గాలిలో కలిసిపోయి ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. చెట్లు, ఇళ్లు అయితే ఎర్రగా మారిపోతున్నాయి.

### ఐరన్‌ఓర్ లారీల పుణ్యమే

ఈ కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మవ్యాధులు, ఇతర శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం వుందని వైద్యులుచెబుతున్నారు. పెద్ద పెద్ద లారీలు 50 నుంచి 70 టన్నుల లోడ్‌ను వేసుకొని ప్రయాణిస్తుండడం వల్ల రోడ్లు దెబ్బతిని పోతున్నాయి. వ్యాపారులు కోట్లు గడిస్తుంటే, కృష్ణపట్నం తదితర ప్రాంతాల ప్రజలు మాత్రం ఐరన్ ఓర్ లారీల పుణ్యమా అని అన్ని విధాల

తరువాయి 14వ పేజీలో

# ప్రేమలో ప్రియమణి



టాస్ చిత్రంలో జంట ప్రియమణి - రాజాల ప్రేమను గూర్చి విస్తృతంగా పుకార్లు వినబడుతున్నాయి. ఈ మధ్య కాలంలో జరిగిన కొన్ని కార్యక్రమాలకు వీరు జంటగా హాజరవ్వడంతో ఈ పుకార్లు ఊపందుకొన్నాయి. గతంలో ప్రియమణికి, తరుణ్‌కు మధ్య కొన్నేళ్ళు ప్రేమాయణం సాగిందన్న వార్తలొచ్చాయి. ప్రస్తుతం రాజా - ప్రియమణిల వ్యవహారం బయటకు పొక్కింది. ఈ విషయమై ప్రియమణిని అడిగితే ఆమె నవ్వి సరిపెట్టుకొంటుంది. సినీ పరిశ్రమలో ఎదుగుతున్నప్పుడు ఇటువంటివి సహజమంటుంది. రాజా కూడా ఈ విషయమై మాట్లాడను ససేమిరా అన్నాడు. జాతీయ ఉత్తమ నటి అవార్డు ప్రియమణి స్థాయిని పెంచేసింది.

# మెరపు తీగలను మెచ్చరా?



మెరుపుతీగ, బంతిలాంటి బరువైన భామల్లో ఎవరు ప్రేక్షకులకు నచ్చుతారన్న ఆసక్తిదాయక చర్చ పరిశ్రమలో జరుగుతుంది. ముమైత్‌ఖాన్ తెలుగు పరిశ్రమను దున్నేస్తుందని విని మెరుపుతీగలా వుండే రాఖీ సావంత్ హైదరాబాద్ వచ్చి ఈ మధ్య నితిన్ చిత్రంలో ఐటమ్‌సాంగ్‌లో నటించింది. మరికొన్ని అవకాశాలివ్వమని తెలిసిన నిర్మాతలను అభ్యర్థించింది. కానీ అందరు నిర్మాతలు ముమైత్‌ఖాన్‌లా కాస్త కండబెట్టి, బంతిలా తయారయ్యిరా అనే సరికి ఆమెకు కోపం నషాలానికి అంటింది. తెలుగు వాళ్లకు బరువున్న స్టార్లు కావాలని విలేఖరుల ముందు వాపోయి ముంబాయి విమానమెక్కిందీ సుందరి. తనకు అవకాశాలు రానందుకు తెలుగు ప్రేక్షకులను నిందించే హక్కు ఈమెకు ఎవరిచ్చారు?



## గోనగన్నారెడ్డిగా 'నాగార్జున'

అన్నమయ్య, భక్త రామదాసు పాత్రల పోషణ ద్వారా హీరో నాగార్జున చారిత్రక పాత్రల పోషణకు బాగా సరిపోతారని పేరు తెచ్చుకొన్నాడు. ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలతో బిజీగా వున్న నాగార్జున, గోనగన్నారెడ్డి పాత్రతో కనువిందు చేయనున్నాడు. గతంలో ఈ పాత్రను జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఆఖరికి ఈ పాత్ర నాగార్జునను వరించింది. గోనగన్నారెడ్డి చిత్రానికి గుణశేఖర్ దర్శకుడు, అడవి బాపిరాజు రచించిన నవలే గోనగన్నారెడ్డి. అయితే నవలలోని కథలో అక్కడక్కడా మార్పులు చేయనున్నారు. హీరోయిన్ల ఎంపిక జరగాల్సి వుంది.

# ఇలియానా భజనలో తరుణ్



హీరోయిన్లు అసహ్యించుకొనే హీరో తరుణ్ భలేదొంగలు చిత్రంలో తన సరసన నటించిన ఇలియానా భజనలో మునిగి తేలుతున్నాడు. తరుణ్ తన కెరీర్ ప్రారంభంలో నువ్వేకావాలి చిత్రం ద్వారా భారీ విజయాన్ని కైవసం చేసుకొన్నాడు. ఒక ఊరిలో చిత్రం తర్వాత, ఆర్తీ అగర్వాల్ ప్రేమ వ్యవహారంలో గబ్బుపట్టి కనుమరుగయ్యాడు. చాలాకాలం తర్వాత నవవసంతం సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆ చిత్రం బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టింది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న తరుణ్ సరసన హిట్ హీరోయిన్ ఇలియానా ఏ మొహమాటం లేకుండా నటించడం గొప్ప అంటున్నాడు. భలేదొంగలు పెద్దహిట్ కాకపోయినా తరుణ్‌కు మళ్లీ అవకాశాలను తెచ్చిపెట్టింది. దీనికి కృతజ్ఞతగా తరుణ్ ఓ వజ్ర వుటుంగరాన్ని ఇలియానాకు బహూకరించాడని ఫిల్మ్‌నగర్‌లో గుసగుసలు విన్పిస్తున్నాయి.



## ఛార్మితో భూమిక సినిమా!

ప్రముఖ యోగా గురువు భరత్ ఠాకూర్‌ను పెళ్లి చేసుకొని హైదరాబాద్‌లోనే స్థిరపడ్డ భూమిక ఇప్పుడు నిర్మాత అవతార మెత్తుతోంది. ఇప్పటివరకు పలు భాషల్లో హీరోయిన్‌గా నటించిన భూమిక తెలుగు చిత్ర రంగం పట్ల వున్న ప్రత్యేక అభిమానంతో నిర్మాతగా మారిందట. తమాషా ఏమిటంటే ఈమె తీసే చిత్రంలో తాను హీరోయిన్‌గా నటించడం లేదు. తెలుగు పరిశ్రమలో ప్రస్తుతం గ్లామర్ డాల్ ఛార్మిని హీరోయిన్‌గా ఎంపిక చేసుకొంది. భూమికకు ఛార్మిపై వున్న నమ్మకంతో ఈ అవకాశమిచ్చిందో, లేక నిర్మాత, హీరోయిన్‌గా రెండు పాత్రలు పోషించలేనన్న వుద్దేశ్యంతో ఈ పని చేసిందో అర్థం కావడం లేదు. భూమిక చిత్రంలో హీరో ఎవరనేది ఇంకా తేలలేదు.

